RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 42 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5 సోమవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జీ. ప్రియదర్శిని మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జీ. ప్రియదర్శిని మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జస్టిస్ ప్రియదర్శిని న్యాయ రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాళేశ్వరం పైసాకు పనికిరాదు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శ



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వం?గా దృష్టిపెట్టిన కారణంగా దక్షిణ తెలంగాణకు అన్యాయం జరిగిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. రూ.96 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్క పైసాకు కూడా పనికిరావడంతో, ఆ మొత్తమంతా బూడిదలో పోసినట్లు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత, డిండి, ఎస్ఎల్‌బీసీ, దేవాదుల, పాలమూరు రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ఉంటే, ప్రాజెక్టులన్నీ పూర్తయ్యి యావత్ తెలంగాణ సస్యశ్యామలమయ్యేదని అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టినా ఏ ప్రాజెక్టు పూర్తికాలేదని, పాలమూరు రంగారెడ్డికి రూ.23 వేల కోట్లు, సీతమ్మ సాగర్‌కు రూ.8 వేల కోట్లు వెచ్చించినా కొత్తగా ఆయకట్టు లభించలేదని మంత్రి విమర్శించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**• కృష్ణా జలాలపై న్యాయసమరం**

కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని మంత్రి తెలిపారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 512 టీఎంసీలు ఆంధ్రాకు, 218 టీఎంసీలు తెలంగాణకు కేటాయించడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించినట్లు తెలిపారు. బ్రిజేశ్ ట్రిబ్యునల్ ఎదుట 70 శాతం వాటా తెలంగాణకు కేటాయించాలన్న డిమాండ్‌ను ఉంచినట్లు వివరించారు. %తీఅఎబఋశ్రీ% ఈ వాదనలను అంగీకరించడం తమ ప్రభుత్వ నైతిక విజయమని పేర్కొన్నారు.

**• ఇరిగేషన్ శాఖకు ప్రాధాన్యం**

నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ రిజర్వాయర్ల నిర్వహణను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వాటి నిల్వ సామర్థ్యం తగ్గిందని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు దఫాల్లో 1,100 ఇంజినీర్లను, 1,800 లష్కర్లను ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించి ఇరిగేషన్ శాఖను బలోపేతం చేసినట్లు వెల్లడించారు. ఈ శాఖకు బడ్జెట్‌లో రూ.23 వేల కోట్లు కేటాయించడమే ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.

**• ఎస్ఎల్‌బీసీ పనులపై ప్రత్యేక దృష్టి**

ఎస్ఎల్‌బీసీ పనులు ఆలస్యం కావడాన్ని మంత్రి అంగీకరించారు. అయితే వీటిని పూర్తి చేసేందుకు నిపుణుల కమిటీని నియమించి టన్నెల్ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని డిండి, గంధమల, ఉదయ సముద్రం ప్రాజెక్టులు కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయని, వాటిని వేగవంతం చేస్తామని తెలిపారు.

**• ధాన్యం ఉత్పత్తిలో రికార్డు**

గత ఖరీఫ్‌లో 66.7 లక్షల ఎకరాల్లో వరి సాగుచేయగా, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాబడైనట్లు తెలిపారు. యాసంగిలో 127 లక్షల టన్నుల ధాన్యం లభిస్తున్నదని తెలిపారు. దేశంలో ఎక్కడా ఇంత రకరకాల ధాన్యం ఉత్పత్తి కాలేదని పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

**• సన్నబియ్యం పథకంపై మంత్రి కోమటిరెడ్డి స్పందన**

నిరుపేదలకు పంపిణీ చేసే సన్నబియ్యం తనకు అత్యంత ఇష్టమైన పథకమని ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు తాగునీరు, సాగునీటిని అందించేందుకు ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ధార్మారం కాలువలు సైతం పట్టించుకోలేదని ఆరోపించారు.కేసీఆర్‌ను ఉద్దేశిస్తూ "స్వరాష్ట్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అవుతుందా?" అని ప్రశ్నించారు. ఫాంహౌస్‌లో టైంపాస్ చేసిన నేత ఇప్పుడు తమ పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. కొన్ని చౌక దుకాణాలు ఖాళీగా ఉన్నాయని గుర్తిస్తూ వాటిని పునరుద్ధరించాలంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న లిఫ్ట్ ప్రమాదాలు చట్టం లేకపోవడమే మూలకారణం



హైదరాబాద్/నగరనిజం: రాష్ట్రంలో లిఫ్ట్ ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల నెల రోజుల్లోనే నాలుగు దుర్ఘటనలు జరగగా, నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. నాసిరకం లిఫ్టులు, సరైన నిర్వహణ లేకపోవడమే ఈ ప్రమాదాలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ లిఫ్ట్ చట్టం అమలులో లేకపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. హైదరాబాద్‌లోని మియాపూర్, మాసాబ్‌ట్యాంక్, సిరిసిల్ల ప్రాంతాల్లో చిన్నారులు, కాంట్రాక్ట్ వర్కర్లు, పోలీస్ ఉద్యోగి లిఫ్ట్ ప్రమాదాల బారిన పడ్డారు. కొలాప్సిబుల్ డోర్ లిఫ్టులు ఇప్పటికీ వాడుకలో ఉండగా, ఇవి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో నిషేధించబడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్లు లేకుండా, అనుమతులేకుండా లిఫ్టులను నడుపుతున్నారు. ఫలితంగా లో వోల్టేజ్, మెకానికల్ లోపాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలంగాణ ఎలివేటర్స్, ఎస్కలేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీ.నర్సింహారావు ప్రకారం, చాలాచోట్ల అనుభవజ్ఞులైన మెకానిక్‌లు లేకుండానే లిఫ్టులు నడుస్తుండటం, మోటార్లు, పరికరాలపై అధిక ఒత్తిడి పడటం వల్ల యంత్రాలు నిలిచిపోతున్నాయని చెప్పారు. 2015లో సిద్ధమైన లిఫ్ట్ చట్టం ఇప్పటికీ అధికారికంగా అమలులోకి రాలేదు. ఈ చట్టం అమల్లోకి వస్తే లిఫ్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండేలా, సరఫరాదారులకు లైసెన్సింగ్ విధానం ఉండేలా మారుతుందని నిపుణులు సూచిస్తున్నారు. భవన యజమానులు తక్కువ ఖర్చుతో నాసిరకం లిఫ్టులను ఎంచుకోకుండా, నాణ్యత, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు.రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల సంఖ్య దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం త్వరితగతిన లిఫ్ట్ చట్టాన్ని అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్‌డౌన్‌కు తెలంగాణ జేఏసీ కార్యాచరణ

- ప్రధాన డిమాండ్లు ఇవే
- రూ.10వేల కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- 5 పెండింగ్ డీఏల చెల్లింపు
- 51 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ
- ఆరోగ్య పథకం అమలు
- సాధారణ బదిలీలు
- సీపీఎస్ రద్దు



హైదరాబాద్/ నగరనిజం: వేతన సవరణ, పెండింగ్ బిల్లుల విడుదల సహా పలు డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపిస్తూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్‌డౌన్ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఈమేరకు మే 15 నుంచి జూన్ 9 వరకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది.ఈ కాలంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, పనివేళల్లో మాత్రమే విధులు నిర్వహించడం, కార్యాలయాల ఎదుట మానవహారాలు, సామూహిక భోజనాలు, సెలవులు చేపట్టనున్నట్టు జేఏసీ స్పష్టం చేసింది. సమస్యలు పరిష్కరించకుంటే జూన్ 9న లక్ష మందితో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

**• ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు**

బాగ్‌లింగంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులు రాష్ట్రానికి ఎంతో సహకరించినా ప్రభుత్వం వారి సంక్షేమంపై కళ్లమెదపడం లేదని ఆరోపించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు విమర్శించారు.

**• 'ఓపికను అలుసుగా తీసుకోవద్దు"**

క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పడిన 7 నెలలు అవుతున్నా ఒక్కసారైనా సమావేశం జరగలేదని, ఉద్యోగులు ఓపికతో ఉండడాన్ని ప్రభుత్వం అలుసుగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే లక్షల కుటుంబాలు సంక్షోభంలోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**• "అప్పుడొకమాట.. ఇప్పుడొకమాట"**

ప్రతిపక్షంలో ఉండగా ఉద్యోగుల కోసం హామీలు ఇచ్చిన వారు అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారని కోచైర్మన్ సదానందం గౌడ్ మండిపడ్డారు. "ఖజానాకు పత్యం చేయాలంటే ఉద్యోగులే చేయాలా?" అని ఎసత్యనారాయణ నిలదీశారు. "ఉద్యోగులంటే కూలీలు కాదని గుర్తుంచుకోవాలి" అని ముజీబ్ హుస్సేన్ వ్యాఖ్యానించారు.

**• సీపీఎస్ రద్దు డిమాండ్**

వేతన సవరణ కోసం ఏర్పాటైన శివశంకర్ కమిటీ నివేదికను ఇప్పటికీ ప్రభుత్వం తెప్పించుకోలేదని, వెంటనే 51 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణను ప్రకటించాలని జేఏసీ డిమాండ్ చేసింది. అలాగే ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, బదిలీలు చేపట్టాలని, సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలని స్పష్టం చేసింది.జూన్ 9న జరగనున్న మహాధర్నాను ఘనవంతం చేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.

## అత్యధికంగా 66.80 లక్షల ఎకరాల్లో వరి

- రైతులను ఆకర్షిస్తున్న సన్నాలకు రూ.500 బోనస్
- ఆ తర్వాతి స్థానంలో పత్తి, మక్కల సాగు
- విత్తనాలు, ఎరువులు సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ



హైదరాబాద్/ నగరనిజం: తెలంగాణలో యాసంగి వరి కోతలు చివరి దశకు వచ్చాయి. మరో నెలన్నరలో వానకాలం రానున్నది. రైతులు ఏటా రోహిణి కార్తె ప్రారంభం కాగానే వరి మొలకలు అలకడం ప్రారంభిస్తారు. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగుకు దుక్కులను సిద్ధం చేస్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ సాగుపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నది.వానకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది. అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాల కొరత లేకుండా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నది. రైతులు ఎప్పటిలాగానే వరి సాగుకే ప్రాధాన్యమిస్తున్నట్లు భావిస్తున్నది.రాష్ట్రప్రభుత్వం సన్నాలకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తుండడంతో ఎక్కువ మంది రైతాంగం వరి సాగుకు సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. వరి తర్వాత రైతులు వాణిజ్య పంట అయిన పత్తిపై దృష్టి సారిస్తున్నారని తెలిపింది.

**• సాగు అంచనా ఇలా..**

వానకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు చేయనుండగా.. దీనిలో 66.80 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నది. ఆ తర్వాతి స్థానంలో పత్తి పంట 50 లక్షల ఎకరాల్లో సాగవుతుందని భావిస్తున్నది.అలాగే రైతులు 5.40 లక్షల ఎకరాల్లో మక్కలు, 5.10 లక్షల ఎకరాల్లో కంది, 1.90 లక్షల ఎకరాల్లో మిర్చి, 4.10 లక్షల ఎకరాల్లో సోయాబిన్, 65 వేల ఎకరాల్లో పెసర్లు, 28 వేల ఎకరాల్లో మినుములు, 26 వేల ఎకరాల్లో వేరుశనగ,సాగు చేస్తారని అంచనా. అలాగే చాలా తక్కువ మొత్తంలో నువ్వులు 650 ఎకరాలు, పొద్దు తిరుగుడు 150 ఎకరాలు, కుసుమలు 3,600 ఎకరాలు, జొన్నలు 39వేల ఎకరాలు, సజ్జలు 1,200 ఎకరాల్లోనే సాగయ్యే అవకాశం ఉందని అంచనా.

**• సాగుకు అనుగుణంగా విత్తనాలు..**

రైతుల అవసరాలకు అనుగుణంగా వ్యవసాయశాఖ 16.70 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 0.48 లక్షల మక్కల విత్తనాలు, 95 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ల సోయాబీన్ విత్తనాలను సిద్ధం చేస్తున్నది. వానకాలం నుంచే ఫసల్ బీమా అమలు చేయాలనే ఆలోచనలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉన్నట్లు తెలిసింది. మొత్తం బీమా ప్రీమియంలో రైతుల వాటా యాసంగిలో 1.5 శాతం, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం ఉంటుంది.మిగిలిన ప్రీమియంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి 50:50 నిష్పత్తిలో చెల్లించనున్నాయి. దిగుబడి అధారిత బీమా పథకం కింద వరి, మక్కలు, కందులు, మినుములు, సోయాబిన్, వేరుశనగ, శనగ, నువ్వులు మొదలైన పంటలు ఉంటాయి. వాతావరణ ఆధారిత బీమా పథకం కింద పత్తి, మిరప, మామిడి, ఆయిల్‌పాం, టమాటా, బత్తాయి పంటలకు బీమా వర్తింపజేసే విధంగా వ్యవసాయశాఖ కసరత్తు చేస్తున్నది.

# రూపాయి తక్కువతో మైలేజీ ఎక్కువ

- కందుకూరు జీయో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో కెఎల్ఆర్ చమత్కారం





కందుకూరు,మే 4(నగర నిజం) :కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గేటు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన జీయో పెట్రోల్ బంక్ ను కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ జియో బంక్ లో రూపాయి తక్కువతో మైలేజీ ఎక్కువ అంటూ ఆయన చమత్కారించారు.అనంతరం కారుకు డీజిల్ కొట్టి కాంగ్రెస్ క్యాడర్ ను ఉత్సాహపరిచారు.శ్రమను నమ్ముకుని పని చేయాలని భవిష్యత్లో మరిన్ని బంక్ పెట్టాలని యాజమాన్యానికి లక్ష్మారెడ్డి సూచించారు.వినియోదారులకు పెట్రోల్, డీజిల్,కల్తీ లేకుండా విక్రయించాలని ఆయన తెలిపారు.ఒకవేళ పెట్రోలు,డీజిల్ కల్తి విక్రయాలు కొనసాగితే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని యాజమానికి సూచించారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు పనులు పరిశీలించిన ఎంఎల్ఎ పి.సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు,మే 4 (నగర నిజం) :మహేశ్వరం నియోజకవర్గం ఎంఎల్ఎ పి.సబితా ఇంద్రారెడ్డి కృషితో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేయించిన 2 కోట్ల 40 లక్షల రూపాయలతో కందుకూరు మండలం పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామం నుండి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు పనులను ఆదివారం మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్ పొట్టి ఆనంద్,మాజీ డైరెక్టర్లు దేవిలాల్ నాయక్,సామ ప్రకాష్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మాజీ సర్పంచులు దేవేందర్,జంగయ్య,నవీన్ కుమార్,ప్రశాంత్ చారి,అఖిల్,ముఖిం,గణేష్ గౌడ్,రాఘవేందర్ గౌడ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా నాలాల కబ్జా...!

- యదేచ్ఛగా అక్రమ వెంచర్ల నిర్మాణం
- అరక ఇంఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దురుసు ప్రవర్తన
- మాకు అధికారుల అండదండలు ఉన్నాయి అంటున్న అరక ఇన్ఫ్రా సంస్థ యాజమాన్యం
- నీరు పారే కాలువను కబ్జా చేసి అక్రమణ
- అక్రమంగా వెంచర్ చేపడుతున్న అరక ఇన్ఫ్రా సంస్థ
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 నగర నిజం : దర్జాగా నాలాల కబ్జా. అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జాగా కనిపిస్తే పాగా వేస్తున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం. వారి స్వలాభాల కోసం నీరు పారే కాలువలను, వర్షం నీరు వచ్చే నాలాలను సైతం వదిలిపెట్టడం లేదు. కాలువలు, నాళాల పక్కన భూమిని కొనుగోలు చేయడం, వాటిని పూడ్చి కబ్జా చేయడం అలవాటుగా మార్చుకున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నెంబర్లలో సుమారు 22.35 ఎకరాల భూమిలో అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నాలాను పూడ్చివేసి అక్రమంగా వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అయితే నాలా పారే నీటి కాలువలను అరక ఇన్ఫ్రా సంస్థ అధికారుల అండదండలతో కబ్జా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలా సమీపాన ఉన్న భూములను కొనుగోలు చేసి నాలాను ఆక్రమిస్తున్నారు. వరద నీరు వెళ్లడానికి చిన్న పైపులైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు పోవడానికి దారి లేక వర్షాకాలం వస్తే రోడ్లపైనే నీరు పాడుతుంది. దీంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతుంటారని గ్రామస్తులంటున్నారు. కాలువలను కబ్జా చేయడంతో పాటు స్థానిక గ్రామ కార్యదర్శుల, జిల్లా అధికారుల అండదండలతో ఇదేచ్ఛగా అక్రమ వెంచర్లను నిర్మిస్తున్నారు. దీనిపై స్థానిక గ్రామవాసులు గ్రామ పెద్దలు చుట్టుపక్కల భూమి గలవారు అధికారులకు ఫిర్యాదు చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నోటీసులు కూడా జారీ చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వికారాబాద్ మండలంలో ఎక్కడపడితే అక్కడ నాళాలు కబ్జాలకు గురవుతున్న అధికారులు నిద్రమత్తు వీడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలలో కబ్జాలపై వార్తలు ప్రచురితం కాగానే ఇరిగేషన్ అధికారులు, కార్యదర్శిలు, హడావిడి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో నాళాలు కబ్జాకు గురవుతుంటే భూగర్భ జలాలు అడుగంటి భవిష్యత్ తరాలకు నీరు లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నాళాలు కబ్జా చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ సంస్థ, మరియు జిల్లాలో నాలాలను కబ్జా చేసి వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మండల ప్రజలు కోరుతున్నారు.



# బోరంచ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం ఉపాధ్యక్షులు నాగభూషణం కురుమ కుటుంబ సభ్యులు



(నగరనిజం) అందోల్ నియోజకవర్గం కురుమ సంగం ఉపాధ్యక్షులు నాగభూషణం కురుమ బోరంచ పోచమ్మతల్లి మొక్కులో భాగంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమం కు రాయికోడ్ మండలం లోని బంధుమిత్రులు కులమతాలకు అతీతంగా భారీగా హాజరై దుందాం గా దావత్ చేసుకొని ఒకరికి ఒకరు ఆప్యాతతోపలకరించుకొని నాగభూషణం గారీ కుటుంబానికి ఆదేవుడు పోచమ్మతల్లి ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో చల్లగా నిండు నూరేళ్లు చూడాలని వచ్చిన ప్రతి ఒక్కరు దీవించారు ఈయొక్క కార్యక్రమం కు ముఖ్య అతితులుగా మాజి జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, తాజా మాజీ మండల విద్య అధికారి అంజయ్య సార్ మాజీ సర్పంచ్ ఇటికెపల్లి నవీన్,మిత్రులు, పతురుసబ్,,నాగ్వర్ సంగన్న, విట్టల్, జహీర్, రాజీవ్, టీవీ 9 కెమెరామ్యాన్, జంగి శ్రీకాంత్,రాగపూర్ సలీం, రమేష్,యూసుపూర్ చంద్రశేఖర్ రెడ్డి. జర్నలిస్ట్ శేఖర్, రాయికోడ్ శివకుమార్, మాటూర్ పతురుసబ్,నాగ్వర్ మాజీ సర్పంచ్ పాండు, పసియొద్దీన్,విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి, నాగ్వర్ అనిల్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ రాయికోడ్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్, రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాయిపల్లి కృష్ణ, పెద్దలోడి మొగులన్న, బంధువులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన ప్రతి ఒక్కరికి అందోల్ నియోజకవర్గం కురుమ సంగం ఉపాధ్యక్షులు నాగభూషణం కురమ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# వనస్థలిపురం జై భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో

## శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా వనస్థలిపురంలో చల్లినీ మజ్జిగ పంపిణీ

వనస్థలిపురం, మే, 4( నగర నిజం) : జై భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆదివారం వనస్థలిపురం డిమార్ట్ ఎదురుగా చల్లినీ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేసవి వేడిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భాస్కర్ సాగర్ , అడ్వైజర్ ధనుకొండ రంగారావు,బి.యన్.రెడ్డినగర్ డివిజన్ టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయనేత, హాజరై భగీరథ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అతిథులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, భగీరథ మహర్షి లాంటి మహనీయుల సేవా భావం మనందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. గంగను భూమిపైకి తీసుకొచ్చిన భగీరథ మహర్షి త్యాగం, పట్టుదల, ప్రజాప్రేమ అనితర సాధ్యమని కొనియాడారు. సమాజ హితం కోసం యువత ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ తాము ఉన్న స్థానంలో చిన్నచిన్న సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. జై భగీరథ సగరం సంగం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దాదాపు 6వేలు పైగా మందికి చల్లని మజ్జిగ అందజేశామని,కటోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు దూరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి కటోర శ్రమ పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని ఆయన సాధించగలమని నిరూపించిన మహనీయులు భగీరధుడని భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం సందర్భంగా వందలాది మందికి మజ్జిగను పంపిణీ చేశారు. స్థానికులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జై భగీరథ సగర సంగం సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భగీరథ సగర సంఘం అధ్యక్షుడు ఓసూరి లక్ష్మీనారాయణ, అడ్వైజర్ ధనుకొండ రంగారావు ,ధనుకొండ శ్రీనివాసు,వైస్ ప్రెసిడెంట్ ఓసూరి అంతర్వేది, బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, నంగని శ్రీను, స్వాతి చిట్టమ్మ, కుమారి ,జ్యోతి,వెంకటేశ్వరరావు, గోవిందు ,గాదే చిన్న ,తిరుమల నాగరాజు, కే.శివ, జగన్ ,బాబ్జి, శ్రీను, బుడ్డయ్య ,నక్క ఏసు, స్వామి, పినిమాల నాగరాజు, కోటేష్ ,ఎడవల్లి నాగరాజు, కర్నాటి శ్రీను, గాదె ప్రసాద్, మెండియాల రాము, రాఘవ, పినిమాల కనకరాజు,పినిమాల ఆంజనేయులు, యువకులు, మహిళలు,సంఘం సభ్యులు, భగీరథ కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.






# కార్యకర్తల,అభిమానుల సమక్షంలో దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ జన్మదిన వేడుకలు

- రికార్డు స్థాయిలో 398 మంది రక్తదానం చేసిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు
- మెడికల్ క్యాంపులో పాల్గొన్న 1174 మందికి ఉచిత టెస్టులు చేసి మందులు పంపిణీ




మే 04, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు దేవరకద్ర మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉచిత మెగావైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.గోపన్ పల్లి గ్రామానికి చెందిన దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి బుచ్చన్న ఎమ్మెల్యే గారి చిత్రం తో ప్రత్యేకంగా గుంటూరు లో చాక్లెట్స్ తయారు చేయించి ఎమ్మెల్యే సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది.మెగా రక్తదాన శిబిరం భారీ విజయవంతం అయింది.ఈ క్యాంపులో 398 మంది నాయకులు, కార్యకర్తలు,అభిమానులు స్వచ్ఛందంగా రికార్డ్ స్థాయి లో పాల్గొని రక్తదానం చేశారు.అదేవిధంగా మెగా మెడికల్ హెల్త్ క్యాంపుకు విశేష ఆదరణ లభించింది,మెడికల్ క్యాంపులో 1174 మంది పాల్గొన్నారు,ఇందులో కార్డియాక్, ఆర్థోపెడిక్,బీపీ,షుగర్ తదితర వివిధ టెస్టులు చేయించుకోవడంతో పాటు ఉచితంగా మందులు తీసుకున్నారు.ఈ సందర్భంగా మెగా రక్తదాన మరియు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన దేవరకద్ర నియోజకవర్గం ప్రజానీకం.




# యువత ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఎదగాలి

- బ్రూతల్ ఫైట్ క్లబ్ బాక్సింగ్ సెంటర్ ను ప్రారంభించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి




బాలాపూర్/నగర నిజం:చైతన్యపురి మెట్రో స్టేషన్ దగ్గర పూర్వీక్, రాజు నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రూతల్ ఫైట్ క్లబ్ బాక్సింగ్ సెంటర్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,టిపిసిసి మెంబర్,కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి. నాయకులు మాట్లాడుతూ... ఆరోగ్యంగా, మానసికంగా,దృఢంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలను ఎంచుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు,తమ పిల్లలను అదో ఒక క్రీడారంగంలో ప్రోత్సహించాలని లక్ష్మారెడ్డి సూచించారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు పై ఆధారపడకుండా సొంత కాళ్ల పై వ్యాపారాలను ప్రారంభించి,ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా నేటి యువత ముందుకు రావడం ఆనందదాయకమని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకుల ఇలాంటి క్రీడల లో జాయిన్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తో పాటు మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి,ఆకుల శ్రీవాణి,బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,రంగ నరసింహ గుప్త,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, బేర బాలకృష్ణ, మునగపాటి వెంకటేష్, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ డైరెక్టర్ మధుసూదన్ రావు,ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● చిన్ననాటి మిత్రుల కలయిక సంతోషంలో విద్యార్థులు



చౌడాపూర్ మండల ప్రతినిధి మే,4(నగర నిజం) : చౌడాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2004,2005 సంవత్సరం లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అంజయ్య, రమేష్, వెంకట్ రెడ్డి, సంగీత, వీరేషం, కృష్ణయ్య, సందీప్,శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున్, శేషిదర్,తదితరులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 20 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం చేశారు. చౌడాపూర్ హైస్కూల్లో 2004-2005 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం రోజున అదే పాఠశాలలో కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా డ్యాన్స్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అవార్డుల ప్రదానోత్సవం

● తెలుగు వర్సిటీ వీసీనిత్యానంద రావు హాజరైన ప్రముఖులు




హైదరాబాద్ మే 4.(నగరనిజం) : డ్యాన్స్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అవార్డుల ప్రదానోత్సవం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ నిత్యానంద రావు, ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక జనరల్ మేనేజర్ సురేష్ రెడ్డి లు పాల్గొని నృత్యం, సంగీత ప్రపంచానికి విశేష కృషి చేసిన ప్రతిభావంతులు, పండితులు, విద్యావేత్తలకు డాన్స్ అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసీ నిత్యానంద రావు మాట్లాడుతూ నృత్య ప్రదర్శనను ప్రోత్సహించడంలో తెలుగు వర్సిటీ ముందుంటుందని, నృత్య ప్రదర్శనలకు హాల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా మెమొంటోలను డాన్స్ మ్యాగ్జిన్ ఉచితంగా అందజేయున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సాంస్కృతిక రంగంలో డాక్యుమెంటేషన్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో దాని ప్రాముఖ్యతను ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక జనరల్ మేనేజర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటకశాఖ తరపున వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. అవార్డ్ గ్రహీతల వివరాలు: ది డ్యాన్స్ ఇండియా సిల్వర్ ఘుంగ్రూ అవార్డు డి. వి. సత్యనారాయణ (కూచిపూడి ఎక్స్‌పోనెంట్), టార్చ్ బేరర్ అవార్డు ఏలేశ్వరపు చలపతి శాస్త్రి (కూచిపూడి ఘట్టం), భాస్కర హరి ప్రియ (కర్ణాటిక్ సంగీత విద్వాంసురాలు) బీకాన్స్ ఆఫ్ లైట్ అవార్డు: డా. సుమిత్ర పార్థసారథి (నాట్య చరిత్రకారిణి, విద్వాంసురాలు, విద్యావేత్త) డాక్టర్ ఇందిరా హేమ (భరతనాట్య విద్వాంసురాలు), బెస్ట్ స్కాలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు: మంజుల పోచంపల్లి (తెలుగు విశ్వవిద్యాలయం) రేస్ ఆఫ్ హోప్ అవార్డు: మహేశ్వరి మంత, శుభా రాజేశ్వరి, ప్రియా నవీన్, స్నేహ గాడిచెర్ల, ది మాస్ట్రో ఆఫ్ హోస్టింగ్ అవార్డు: అంబడిపూడి మురళీకృష్ణ, ది డ్యాన్స్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డు: డి. వత్సలేంద్ర, ఉత్తమ డ్యాన్స్ టీచర్ అవార్డు: వాణీ రమణ, అర్చన మిశ్రా వసంత సంధ్య పెండ్యాల, కిండిల్ స్పిరిట్ అవార్డు: యవనిక, యాగ్నిక లు అందుకున్నారు. కార్యక్రమంలో ది డ్యాన్స్ ఇండియా మ్యాగజైన్ ఎడిటర్-ఇన్-చీఫ్ విక్రం కుమార్, అసిస్టెంట్ ఎడిటర్ ఎం. భారతి, సెలక్షన్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ సజని వల్లభనేని, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

● పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.





ఖమ్మం: మే 4, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామమని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్) మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్ ఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సానా పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేదో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు.

# ఆనాటి సంక్షేమ హాస్టల్ విద్యార్థి ఈనాటి సంక్షేమ హాస్టల్ అధికారి అయినా బచ్చోడు యువకుడు తిమ్మిడి నాగరాజు




ఖమ్మం: మే 4, ( నగర నిజం ప్రతినిధి ): ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలలో ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన డాక్టర్ తిమ్మిడి నాగరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను అంతా పూర్తి చేసుకుని ఏప్రిల్ 30న (భద్రాద్రి జోన్ 4,( నోడల్ ఆఫీసర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మరియు ఎస్సీ డి డి హనుమకొండ చేతుల మీదుగా నియామక పత్రం అందుకొని ఈనెల రెండవ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఖమ్మం జిల్లా ఎస్సీ డీడీ సత్యనారాయణ జాయినింగ్ రిపోర్ట్ ను సమర్పించారు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైన డాక్టర్ తిమ్మిడి నాగరాజు నేపథ్యాన్ని పరిశీలిస్తే వారు మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారు, మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు ఉంటూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుబ్లేడులో. మరియు ఆరు ఏడు తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో, ఎనిమిది తొమ్మిది పది తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోకినపల్లి 2006 నందు ప్రాథమిక విద్యా అభ్యాసం పూర్తి చేసుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో ఇంటర్, 2006-08 అలాగే ఎస్.ఆర్ అండ్ బి. జీ. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు డిగ్రీ 2009-12 పూర్తి చేసి తదనంతరం ఉన్నత చదువుల రీత్యా పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమమైన ర్యాంకు సాధించి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పేజీ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2012-14) మరియు బి ఎడ్,(2015-16) పూర్తి చేసి అదే కళాశాల లో పి హెచ్ డి, పూర్తి చేసి 2023 లో డాక్టరేట్ పట్టా పొందారు అనంతరం జూన్ 2023 సంవత్సరం నుంచి సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ లోని కాజీపేటలో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుంచి ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ లో పి హెచ్ డి పట్టా పొందే వరకు విద్యాభ్యాసం అంత కూడా ప్రభుత్వ హాస్టల్స్ లోనే ఉంటూ ఉన్నతమైన చదువులు అభ్యసించినందుకు, ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు మూడు నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే ఉంటూ చదువుకొని అదే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కి అధికారిగా ఎంపిక అవడం నిజంగా చాలా గర్వంగా ఉందని వారు ఉద్ఘాటించారు ,ఒక మారుమూల బచ్చోడు గ్రామంలోని పేద దళిత(బైండ్ల) కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులైన తిమ్మిడి వెంకన్న సుభద్రల సహకారంతో, బాబాయి తిమ్మిడి హనుమంతరావు ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు, కళాశాలలో చదువుకునే రోజుల్లో తాను అనుభవించే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలలో మరియు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినట్టు పేర్కొన్నారు, అందుకని జిల్లాలోని మారుమూల ప్రాంతమైన సత్తుపల్లి తాలూకా, వేంసూరు లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎంపిక చేసుకున్నానని తద్వారా గ్రామీణ ప్రాంతాల పేద దళిత విద్యార్థులకు ప్రభుత్వం కలిపించే విద్యా అవకాశాలను వివరిస్తూ వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి తన వంతుగా కృషి చేస్తాననీ తెలిపారుఅనేక సంవత్సరాలుగా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే నిలయాలుగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయని దానికి తానే ఒక ప్రత్యక్ష నిదర్శనమని వారు పేర్కొన్నారు ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలను హాస్టల్స్ ను విడిచిపెట్టి ప్రభుత్వ హాస్టల్స్ లో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు దానికి తల్లిదండ్రులు ప్రైవేట్ మాయ లొ నష్టపోవద్దు అని కోరారు .

# కిలారి వారి పంచకట్టు వేడుకలలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు



ఖమ్మం: మే 4, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం ఎస్.ఆర్ గార్డెన్స్ లో కనకమేడల సత్యనారాయణ మనవడు కిలారు ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు వేద విక్షిత్ పంచెకట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ పంచెకట్టు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రావూరి శ్రీనివాసరావు మొండితోక జయకర్ కనుమూరి వెంకటేశ్వరరావు రంగిశెట్టి కోటేశ్వరరావు కొఠారి రాఘవరావు స్వామి తాళ్లూరి జీవన్ కూసంపూడి మహేష్, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకటప్పారావు, తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు వాకదాని కోటేశ్వరరావు చిత్తారు ఇందుమతి, నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, గుత్తా సీతయ్య, కేతినేని హరీష్, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ వంశీ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్






ఖమ్మం: మే 4, ( నగర నిజం ప్రతినిధి ). ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవలే కొద్ది రోజుల క్రితం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన వేముల వినోద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య కోరిక మేరకు అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ స్పందించి క్వింటా బియ్యం, కొంత అర్థిక సహాయం చేశారు. ముందుగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు. వారికి మనోధైర్యం కల్పించి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,కూసుమంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు పంజాల రాజేష్ కళ్లెం.శేష్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వేముల యాదగిరి అద్దంకి ప్రభాకర్ మాదారపు వీరబాబు, మామిళ్ళపల్లి రామాచారి వల్లెపు సంగయ్య కుమ్మరికుంట్ల గురవయ్య, యలమంచి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సగర భగీరథ మహర్షి జయంతి



మొయినాబాద్,04(నగర నిజం):సగర భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మొయినాబాద్.మున్సిపాలిటి కేంద్రంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు చింతల యాదయ్యసాగర్,పెద్దమంగళారం సగర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబయ్యసాగర్ ఆద్వర్యంలో పెద్దమంగళారం గ్రామం నుంచి మున్సిపాలిటి కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర నాయకులు చింతల యాదయ్యసాగర్ మాట్లాడుతూ భగీరథుడు తపస్సు చేసి దివి నుంచి భూవికి గంగను దింపిన గొప్ప మహర్షి అని అన్నారు. ఏదైనా సాధించాలనే పట్టుదల, కృషి ఆందరికి భగీరథుడు ఆదర్శం అని చెప్పారు. గంగనేఉ భువికి తీసుకొచ్చిన మహర్షిని స్మరించడం, పూజించడం అందరి కర్తవ్యం అని అన్నారు. ఆయన చేసిన ప్రయత్నం చాలా గొప్పనని తెలిపారు. కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పాత జ్ఞాపకాలతో మురిసి సంతోషపడ్డ పూర్వ విద్యార్థులు



మొయినాబాద్,4(నగరనిజం): 25 ఏండ్ల తరువాత 50 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకోని జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని అజీజ్నగర్ సమీపంలో గల ఓ ఫంక్షన్హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 2000 సంవత్సరంలో అజీజ్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన ఆ నాటి పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి పూర్వ విద్యార్థులు వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో వ్యవసాయ రంగంలో పని చేస్తున్న వారంతా కలిసి ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. దీంతో పాత జ్ఞాపకాలతో నవ్వుతూ సంతోషాన్ని పంచుకున్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ ఎవరికి ఆపదలు, బాధలు, కష్టాలు వచ్చిన ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని పూర్వ విద్యార్థులు కొందరూ వివరించారు. సమ్మేళన కలయిక 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బండ్లగూడ శ్రీధర్, చిరంజీవి, రవి, మల్లేష్, ప్రభాకర్, సుధాకర్, కవిత, సుజాత, మంజూల, వనజ, సుమలత, నహీద్, రషీదాబి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్ మే 4 (నగర నిజం) : చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కొయ్యల గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 17 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు చంద్రమౌళి, హనుమంతు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ,మే,4,(నగర నిజం): గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989-1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ సుదీర్ఘంగా 35 సంవత్సరాల తర్వాత సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్ ద్వారా అందరినీ ఏకం చేసి ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గజ్వేల్ ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థిని ,విద్యార్థులు, ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సవంగా గడిపారు.ఒకే వేదికపై గురువులతో కలిసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. కళాశాలలో బోధించిన గురువులను ఘనంగా శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు రాంచందర్, నాగేశ్వరరావు, ఇంటర్మీడియట్ బ్యాచ్ విద్యార్థిని ,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ యాదవ్ -ప్రవళిక వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- గోకుల్ గార్డెన్ లో ఘనంగా శ్రీకాంత్ యాదవ్ ప్రవళిక వివాహ వేడుక
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్





రాజేంద్రనగర్, మే 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వివాహ వేడుకలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గోకుల్ గార్డెన్ లో కాంగ్రెస్ సీనియర్ నేత కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ లింగం యాదవ్ కుటుంబ సభ్యులైన బత్తుల శ్రీకాంత్ యాదవ్ -ప్రవళిక దంపతుల వివాహ వేడుక ఆదివారంనాడు ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ లింగం యాదవ్ ఆహ్వానం మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కొత్వాల్ గూడ మాజీ కౌన్సిలర్ పగడాల శ్రీనివాస్ గౌడ్ తదితర నేతలు వివాహ వేడుకలో పాల్గొని బత్తుల శ్రీకాంత్ యాదవ్ ప్రవళిక దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా కొడిచర్ల శ్రీనివాస్ యాదవ్, నీరటి నరసింహ, మధు యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ కుమార్ అలియాస్ మిట్టు, గంధం రవీందర్ ముదిరాజ్, శేఖర్ గుప్తా, అల్వాల్ అంజయ్య, చేవెళ్ల రాజేష్, చీరల మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అంజి ముదిరాజ్, మన్నె మధు కిరణ్, సురేష్ ముదిరాజ్, గంధం సురేష్, బాలు, శివ తదితరులు సైతం వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు శ్రీకాంత్ యాదవ్ ప్రవళిక దంపతులను ఆశీర్వదించారు.

# బొబ్బాయి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



కుకునూరుపల్లి మండలం,మే, 4,(నగరనిజం): బొప్పాయిపల్లి గ్రామంలో మన ప్రియతమ నాయకుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మరియు కొండపాక ఏఎంసీ చైర్మన్ వీరు పాక శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అలాగే గ్రామంలో లో వోల్టేజ్ కారణంగా కరెంటు సమస్య ఉంటే నూతన ట్రాన్స్ఫార్మర్ ఇప్పించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి వద్ద కే.ఎస్.ఎల్ ఫామ్ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఉమ్లా నాయక్





రాజేంద్రనగర్, మే 4(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం నాడు శంషాబాద్ మండలంలోని మదనపల్లి తండాలో పర్యటించారు. ఈ మేరకు పాల్మాకుల్ - ముచ్చింతల్ సర్వీస్ రోడ్డులో స్థానిక గిరిజన సంఘం నేతలు సేవ్యా నాయక్, లాలూ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కె.ఎస్.ఎల్ ఫామ్ హౌస్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఉమ్లా నాయక్ తో కలిసి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... ఫామ్ హౌస్ ను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దిన సేవ్యా నాయక్, లాలూ నాయక్ ను అభినందించారు. హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్ గా మారుతున్న తరుణంలో పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ ఆహ్లాదకరంగా ఫామ్ హౌస్ ను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.

- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ఫామ్ హౌస్ నేతలు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఉమ్లా నాయక్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డితో పాటు పలువురు నేతలను కె.ఎస్.ఎల్.ఎం ఫామ్ హౌస్ యజమానులు సేవ్య నాయక్, లాలూ నాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు ఆనే గౌని శ్రీకాంత్ గౌడ్, దవణాకర్ గౌడ్ అలియాస్ రవి గౌడ్, మహేందర్ ముదిరాజ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# పిన్నిక నరసింహారావు గృహ ప్రవేశానికి హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే, 4,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గుండనపల్లి గ్రామానికి చెందిన పిన్నిక నరసింహారావు నూతన గృహ ప్రవేశానికి హాజరైనటువంటి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లూరి సత్యనారాయణ, శ్రీనివాసరావు, పొద్దుటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మండలంలోని సంకేపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.



శంకర్పల్లి, మే .4 (నగర నిజం) రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని సంకేపల్లి గ్రామంలో సాగర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకను, గీత మందిరంలో ఘనంగా నిర్వహించారు. సాగర సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు. ఉప్పరి శ్రీనివాస్ సాగర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సాగర సంగం కుటుంబ సభ్యులు, ఉప్పరీ బాలరాజ్ సాగర్, ఉప్పరి వెంకట్ రాములు సాగర్, ఉప్పరి రామయ్య సాగర్, రావిరాల లక్ష్మయ్య సాగర్, రావిరాల మోహన్ సాగర్, రావిరాల శంకరయ్య సాగర్, ఉప్పరి మౌనేష్ సాగర్, ఉప్పరి సత్తయ్య సాగర్, ఉప్పరి నర్సింలు సాగర్,ఉప్పరి మోహన్ దాస్ సాగర్, ఉప్పరి మల్లేష్ సాగర్, ఉప్పరి రాజు సాగర్, ఉప్పరి సత్తయ్య సాగర్, ఉప్పరి నర్సింలు సాగర్, రావిరాల శంకరయ్య సాగర్ , ఉప్పరి శివకుమార్ సాగర్, రావిరాల వెంకటేష్ సాగర్,ఇతర సాగర సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 7న వికారాబాద్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

- డివిఎంసి వికారాబాద్ జిల్లా సభ్యులు కిరణ్..



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 4 ::::ఈనెల 7వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు వికారాబాద్ లో ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్లు డివిఎంసి వికారాబాద్ జిల్లా సభ్యులు కిరణ్ తెలిపారు. ఎన్నెపల్లి అంబేద్కర్ చౌరస్తా వికారాబాద్ లో నిర్వహించ్చే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లి, కార్యక్రమాన్ని జయప్రదం చేయనున్నట్లు కిరణ్ స్పష్టం చేశారు.

# వెంకటాయపల్లిలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు



మే 04, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో సగర సంగం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సగర సంగం అధ్యక్షులు దేశెట్టి వెంకటయ్య సగర,ప్రధాన కార్యదర్శి దేశెట్టి కళ్యాణ్ సాగర,కోశాధికారి బంగారి మహేష్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నిరుపేద జర్నలిస్టుకు యువ డాక్టర్ ఆపన్న హస్తం

- రాజేంద్రనగర్ లో నిరుపేద జర్నలిస్ట్ ఇంద్రసేనకు గృహ నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందజేత
- తన తండ్రి సీనియర్ జర్నలిస్ట్ దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఇంద్రసేన కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం అందజేత
- మానవత్వాన్ని చాటుకున్న యువ డాక్టర్ మేకల సాయి చరణ్ రెడ్డి ని అభినందించిన జర్నలిస్టులు





రాజేంద్రనగర్, మే 4(నగరనిజం ప్రతినిధి):వైద్యో నారాయణో హరి అని అందరూ అంటున్నారు. కొన ఊపిరితో ఉన్న రోగులకు ప్రాణం పోసే డాక్టర్లు.... ఇప్పుడు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అలాంటి కోవకే వస్తారు రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన యువ వైద్యుడు మేకల సాయి చరణ్ రెడ్డి. ఇటీవలే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో (ఎండి ఫల్మనరి మెడిసిన్) విధుల్లో చేరిన యువ వైద్యుడు సాయి చరణ్ రెడ్డి తన మొదటి జీతం రాగానే అందులో నుండి ఓ నిరుపేద జర్నలిస్టు ఇంద్రసేన కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద జర్నలిస్టు ఇంద్రసేన కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన యువ వైద్యుడు మేకల సాయి చరణ్ రెడ్డిని జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. మానవత్వాన్ని చాటుకున్న ఆ యువ వైద్యుడు ఎవరో కాదు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో సీనియర్ జర్నలిస్ట్ మేకల దామోదర్ రెడ్డి కుమారుడు కావడం విశేషం. వివరాల్లోకి వెళితే... రాజేంద్రనగర్ లో గత కొంతకాలంగా సీనియర్ జర్నలిస్టుగా విధులు నిర్వర్తిస్తున్న దళిత యువకుడు ఇంద్రసేన ది నిరుపేద కుటుంబం. రేక్కాడితే గానీ డొక్కాడని ఇంద్రసేన కుటుంబానికి ఆయన స్వగ్రామమైన కేశంపేట మండలం పుట్టోనిగూడ గ్రామంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఇటీవల ఇందిరమ్మ ఇల్లు ను మంజూరు చేసింది. అయితే ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు కావాలంటే తొలి విడతగా పునాదుల నిర్మాణాన్ని లబ్ధిదారుడు నిర్మించుకోవాల్సి ఉంటుంది. దీంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనందుకు సంతోషించాలో....బేస్మెంట్ నిర్మాణానికి డబ్బులు లేనందుకు బాధపడాలో తెలియక తన గోడును తోటి జర్నలిస్టుల ముందు వెళ్ళబోసుకున్నాడు బాధిత జర్నలిస్ట్ ఇంద్రసేన. అయితే రాజేంద్రనగర్ లో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్న మేకల దామోదర్ రెడ్డి కుమారుడు మేకల సాయి చరణ్ రెడ్డి ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఎండి పల్మనరీ మెడిసిన్ వైద్యుడిగా ఉద్యోగంలో చేరారు. అయితే ఆ నోటా.... ఈ నోటా అన్నట్లుగా తన తండ్రి జర్నలిస్ట్ మేకల దామోదర్ రెడ్డి ద్వారా నిరుపేద జర్నలిస్ట్ ఇంద్రసేన కుటుంబం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్నారు యువ వైద్యుడు మేకల సాయిచరణ్ రెడ్డి. ఇంకేముంది తన నెల జీతం రావడమే తరువాయి అన్నట్లుగా జీతం చేతికి అందగానే ఇంద్రసేన కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చారు యువ వైద్యుడు సాయి చరణ్ రెడ్డి. తన తండ్రి సీనియర్ జర్నలిస్టు మేకల దామోదర్ రెడ్డి సలహా మేరకు ఇంద్రసేన కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం తన మొదటి జీతం లో నుండి తన వంతు సాయంగా 25 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు డాక్టర్ సాయి చరణ్ రెడ్డి. ఈ మేరకు తండ్రి దామోదర్ రెడ్డి ద్వారా ఇంద్రసేన కుటుంబ సభ్యులకు 25 వేల ఆర్థిక సాయం అందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, బుడిగల బాబురావు, మెక్కొండ ప్రేమ్ రాజ్, కోరని మహేష్, వర్కల చందు, గద్దె యాదగిరి తో కలిసి నిరుపేద జర్నలిస్టు ఇంద్రసేన కు 25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు జర్నలిస్ట్ మేకల దామోదర్ రెడ్డి.ఈ నేపథ్యంలో నిరుపేద జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకున్న యువ వైద్యుడు మేకల సాయి చరణ్ రెడ్డి తో పాటు అతని తండ్రి సీనియర్ జర్నలిస్ట్ మేకల దామోదర్ రెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. యువ వైద్యుడు సాయి చరణ్ రెడ్డి సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారని అందరూ ప్రశంసిస్తున్నారు.

# పది ఫలితాల్లో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభంజనం

- కార్పొరేట్ స్థాయి ర్యాంకులతో దూసుకెళ్తున్న శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో తిరుగులేని విజయం
- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే స్కూల్ లక్ష్యం
- శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ స్కూల్ చైర్మన్ బీజాపురం గోపాలరావు
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- మరోమారు విజయకేతనం ఎగురవేసిన శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్
- క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు
- తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం




మొయినాబాద్, మే 2 (నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు విడుదల చేసిన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ బీజాపురం గోపాలరావు తెలిపారు. పది ఫలితాలలో ఏ లిఖిత కు 600 మార్కులను గాను 568, మార్కులు కే రేణుకా దేవి కు 600 మార్కులకు గాను 555 మార్కులు, దీనాంజలి కు 600 మార్కులకు గాను 565 మార్కులు కె సుప్రియ 600 మార్కులకు గాను 542 మార్కులు మొత్తం 11మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులు సాధించారు. శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించారని శుభసా ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పేర్కొన్నారు. పరీక్షలు ఏవైనా కూడా ఫలితాలలో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటున్నారని తెలిపారు. అత్యంత ప్రణాళిక విద్య భోధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ స్కూల్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. పది ఫలితాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పోరేట్ స్కూల్ లకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. పది ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా నడుపుతున్న సంస్థ శివ సాయి స్కూల్ అని అన్నారు. భవిష్యత్తులో విధ్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేసి, ప్రజల మన్ననలు మరింతగా పొందుతామని తెలిపారు. విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించే విధంగా మా తోడ్పాటు ఉంటుందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ అధ్యాపక బృందం, తదితరులున్నారు.

# ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు ఘన సన్మానం

- వికారాబాద్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహన





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 నగర నిజం : ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాత్రికేయ మిత్రులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వికారాబాద్ పట్టణంలోని మా శారద ఆసుపత్రిలో గల మీటింగ్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాక్షేత్రంలో ఉన్న జర్నలిస్టులుకు బిజెపి నాయకుల సమక్షంలో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విలేకరుల తోపాటు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి, వికారాబాద్ అసెంబ్లీ ఇన్%ౌ

# అత్తాపూర్‌లో జరిగిన జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో సత్తా చాటిన మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు



మణికొండ/నగర నిజం : వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అత్తాపూర్ లో జరిగిన జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో అండర్9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో చెలూరి శాన్వీ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది.. ఫైనల్ మాచ్ లో ప్రియా మీద 21/19 స్కోర్ తో పోరాడి గెలిచింది మరియు యు11 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో తమ మ్యాచ్ పాయింట్ క్రీడాకారిని సహస్ర మీద పోరాడి 22/17 స్కోర్ తో సెమీ ఫైనల్ లో ఓడిపోయి ఫైనల్ లో పాల్గొనే అవకాశం చేజార్చుకుంది...యు11 గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్ 22/12 స్కోర్ తో సహస్ర గెలిచి గోల్డ్ మెడల్ సాధించింది... యు11 బాయ్స్ సింగిల్స్ సజయ్ తేరుపల్లి అద్భుతమైన ఆటతో సెమి ఫైనల్లో 24/22 స్కోర్ తో గెలిచి ఫైనల్ చేరుకుని ఫైనల్లో తనీష్ మీద 21/19 స్కోర్ తో గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. యు11 బాయ్స్ డబుల్స్ విభాగంలో సజయ్ తెరుపల్లి, శ్రీలికిత్ జోడి ఫైనల్లో 22/20 తో పోరాడి ఓడిపోయారు. సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు..ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్ లు బహుకరించారు. ఈ సందర్భంగా శాన్వి చెలూరి, సహస్ర ,సజయ్ తేరుపల్లి శ్రీలికిత్ ని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తు లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలి అని ఆశీర్వదించారు... వేణు ముప్పాల మాట్లాడుతూ బ్యాడ్మింటన్ లో అమ్మాయిలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వాళ్ళకి సరైన కోచింగ్ ప్రోత్సాహం ఇవ్వాలి అని సూచించారు. రోజు కి 6 నుండి 8 గంటలు ప్రాక్టీస్ చేస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు..అప్పుడే మనకు ఖచ్చితంగా రిజల్ట్స్ వస్తాయని దానికి ఉదాహరణ మ్యాచ్ పాయింట్ క్రీడాకారులే అని తెలిపారు...ప్రొఫెషనల్ గా మీ పిల్లలు బ్యాడ్మింటన్ నేర్చుకోవాలి అని అనుకుంటే తప్పకుండా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ లో మీ పిల్లలను పంపించండి అని కోరారు. నిష్ణాతులైన కోచ్ లు ఉన్నారని అందరూ కూడా ఎన్.ఐ.ఎస్ చేసిన వాళ్ళు, మంచి అనుభవం ఉన్న కోచింగ్ టీమ్ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ లో ఉన్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో నేషనల్ ప్లేయర్ కరీమ్,మంజుల, అంతర్జాతీయ క్రీడాకారుడు లింగేశ్వర రావు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం...




మెదక్ బ్యూరో/ నగర నిజం తూప్రాన్, మే 4:మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోసాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ నుండి రాపిడ్ యాక్షన్. ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ ను తూప్రాన్ ఎస్ఐ శివానందం, ఎస్సై టు యాదగిరి, మనోహరాబాద్ ఎస్సై సుభాష్, గౌడ్ , ఏఎస్ఐ లక్ష్మి షీటీం సిబ్బంది ఆధ్వర్యంలో పోలీసుల పద్ధతిలో ఫ్లాగ్ మార్చ్ నీ నిర్వహించినారు. అని ప్రకటనలో తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి



మెదక్ బ్యూరో/నగర నిజం తూప్రాన్, మే 4 (మెదక్ బ్యూరో నగర నిజం :మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గజ్వేల్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి... తూప్రాన్ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడడంతో తూప్రాన్ లోని పాత వాటర్ ట్యాంక్ ల వద్ద నీటి సమస్యను తీర్చడానికి నూతన బోరుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం స్టేట్ బ్యాంకు సమీపంలో నూతన అభివృద్ధి పనులకు భూమిపూజ చేసినారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు 3 పర్యాయాలు అవకాశం ఇచ్చిన గజ్వేల్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లలేదని గజ్వేల్ ప్రజానీకాన్ని చిన్నచూపు చూశారే తప్ప వెలగపెట్టింది ఏమీ లేదన్నారు. ఇందులో కమిషనర్ గణేష్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ మధు, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, మాజీ కౌన్సిలర్ లు రవీందర్ గుప్తా, నారాయణ గుప్తా, రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జింక మల్లేష్, విశ్వరాజ్, నాగరాజు గౌడ్, బొల్లు నాగులు, నగేష్, రాము, చాకలి యాదగిరి, మెట్టెల ఆంజనేయులు, ఉమర్, అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరప్ప జాతరకు పోటెత్తిన భక్తజనం ఎస్.బి.పల్లిలో ఘనంగా బోనాల ఊరేగింపు



షాద్నగర్ ప్రతినిధి మే 4 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బి పల్లిలో బీరప్ప స్వామి జాతరకు భక్త జనం పోటెత్తింది.బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సవాలు గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహిళలు బోనాలతో భారీ ర్యాలీగా బయలుదేరి బీరప్ప కామరాతి దేవి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో నిండిపోయిన ఈ వేడుకకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. స్థానిక ప్రజలు భక్తులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ తమ ఆతిథ్యాన్ని చాటుకుంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తుల సందడితో కోలాహలంగా ఉంది. బీరప్ప స్వామి నామస్మరణతో పరిసరాలు మారుమోగుతున్నాయి. సోమవారం బలి కార్యక్రమం ఉన్నందున ఈ జాతర మరింత పెద్ద ఎత్తున కొనసాగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ బి పల్లికి హరీష్ రావు రాక..బీరప్ప కామరాతి దేవిలను దర్శించుకొనున్న మాజీ మంత్రి..



షాద్నగర్ ప్రతినిధి మే 4 నగర నిజం కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి కామరాతి దేవి జాతర మహోత్సవాలకు మాజీమంత్రి హరీష్ రావు రానున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ తెలిపారు. వారం రోజులుగా జరుగుతున్న జాతరకు సోమవారం బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవనికి కార్యక్రమానికి ఆయన హాజరవుతున్నట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ జన్మదిన వేడుకలు



షాద్నగర్ ప్రతినిధి మే 4 నగర నిజం ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ జన్మదిన వేడుకలను హైదరాబాద్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ బోకే పూలమాల శాలువాతో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మురళి యాదవ్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఎస్సీఎస్ చైర్మన్ మామిళ్ళ విట్టల్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి, మేకల రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప స్వామి బోనాల ఊరేగింపు మహొత్సవం





నగర నిజం 04/సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి జాతర మహొత్సవంలో భాగంగా శనివారం బోనాల ఊరేగింపు మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,గొల్లబీర్లా ఒగ్గుకథ కళాకారులు డోలు వాయిద్యాలతో పిల్లలు,పెద్దలు,యువకుల ఆటపాటలతో పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు బీరప్ప స్వామికి బోనాలను సమర్పించారు,ఈ సందర్భంగా జాతర ప్రారంభం నుండి ముగింపు వరకు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించడం జరుగుతోందని,అలాగే 14వ తేదీఆదివారం బీరప్ప స్వామి కామరతిదేవి ల కళ్యాణం నిర్వహించనున్నట్లు గొల్ల కురుమ సంఘం సభ్యులు తెలిపారు.

## ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

- డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- కొనసాగుతున్న జై బాపు, జై భీమ్, సంవిధాన్ అభియాన్ కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని రాష్ట్ర టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కాంగ్రెస్ నేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని 10, 11, 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, రాష్ట్ర నాయకులు అభిషేక్ రెడ్డిలు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని తూట్లు పోడవడానికి కొన్ని పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, దేశ ప్రజలంతా ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ప్రజాస్వామ్య పరిరక్షనే లక్ష్యంగా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందని చెప్పారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నేడు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ దేశం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం వార్డులలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ యొక్క చిత్రపటాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కోషిక ఐలయ్య, గుండా భాగ్యమ్మ ధనరాజ్, కీర్తన, మాజీ జెడ్పీటీసీ దాసు గౌడ్, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, అలీ, తిరుమలేశ్, అర్జున్, ముత్యాల రాజశేఖర్, శ్రీకాంత్, మహిళా నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు రేషన్ కార్డులు, ఫింఛన్లు మంజూరు చేయాలి

- ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- బీఆర్ఎస్ హయంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం
- యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని యాచారం మాజీ జెడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫింఛన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవం

- పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : శ్రీ వేణుగోపాల స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ వేణుగోపాల స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఉండాలని ఆ వేణుగోపాలస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవంతో బ్రాహ్మణపల్లి గ్రామానికి ఆధ్యాత్మికం కావాలని కోరారు. శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలోని శ్రీ హరిహర దీవ్య క్షేత్ర ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం తూకం వేసి రైతులను మోసం చేయొద్దన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 భోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏ - గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ - గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు చెప్పారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ జనరంజక పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొనసాగుతున్న ప్రజాపాలనను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. సంక్షేమాన్ని అడ్డుకుంటున్న పార్టీలను ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలకు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ ఇంజాపూర్ లోని 24వ వార్డు సాయినాథ్ కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిశారు. తాగునీటి పైప్ లైన్, రోడ్లు, డ్రైనేజీ, కాలనీలో నెలకొన్న తదితర సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో తాగునీటి సమస్య, తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులూ ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సాయినాథ్ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు మల్లారెడ్డి, పరమేశ్, బొక్క వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ ఐడీ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : ఫార్మర్ ఐడీ నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నేడు సోమవారం నుంచి ప్రారంభం కానున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ ఐడీ నమోదు కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే 5 నుంచి 31 వరకు ఫార్మర్ ఐడీ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఫార్మర్ ఐడీ నమోదును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతుకూ త్వరలో డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. తప్పకుండా రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలోకి వెళ్లడం దళితుడు చేసిన నేరమా

**దళిత జాతికి సిగ్గు చెటు**



నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం: మే 5 సిద్దిపేట జిల్లా చెర్యాల మండలం వెచరేణి గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక పిల్లవాడు ఆంజనేయ స్వామి టెంపుల్ లోకి వెళ్ళాడని ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, మరియు బజరంగ్దళ్ నాయకులు ఆ దళిత యువకుడిని రోడ్డు వెంట గల్ల పట్టుకుని, గుంజుకొస్తు, నీ చాతి నీచంగా మాట్లాడుతూ, నోటికి వచ్చిన పదజాలం వాడుతూ! ఆ దళిత సామాజిక వర్గానికి చెందిన పిల్లవాడిని నగ్నంగా బట్టలు ఊడదీసి ఊరేగింపుగా రోడ్డు వెంట తిప్పుతూ, కాళ్లు చేతులు టెంపుల్ గోడకు కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం, ఎంతవరకు సమంజసమని, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కలమంద శేఖర్, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. ఎక్కడనో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ఈ దాడులు తెలంగాణ గడ్డపై జరగడం ఈ మతోన్మాద వాదులు తెలంగాణ గడ్డలో అడుగుపెట్టడం చాలా దారుణమైన చర్య అని డీకే మాదిగ మరియు కలమంద శేఖర్ ఒక ప్రకటనలో మతోన్మా వాదులు చేస్తున్న ఆగడాలను కుల సంఘాల నేతలు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, ఇంకా దళిత సామాజిక వర్గం పై ఎందు కింత కక్ష సాధింపులు, కులం పేరుతో అవమానాలు, కులం పేరుతో దాడులు, కులం పేరుతో నగ్నంగా బట్టలు ఊడ తీసి ఊరేగింపు చేయడాలు ఈ నీచతి నీచమైన సంస్కృతిని ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు, మానుకుంటేనే వాళ్ల మనుగడకు మంచిదని హెచ్చరిక జారీ చేస్తున్నాం అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుండగులను అరెస్టు చేయించడం ద్వారా దళితులకు ఒరిగేది ఏమీ లేదు కాబట్టి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నమోదు చేసి ఇంకో సారి దళితుల జోలికొస్తే ఏం జరుగుతుందో వాళ్లకు తెలిసేలా కఠినంగా శిక్షించాలని చెప్పి ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ మరియు తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కలమంద శేఖర్ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవు

**మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు బాధ్యత వహించాలి**

**వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆత్మకూరు -ఎస్సై నరేందర్**



వనపర్తి జిల్లా : నగర నిజం మే 5 ఆత్మకూరు పట్టణంలో ఎస్ఐ నరేందర్ మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో వాహనదారులకు మరియు ప్రయాణికులకు శుక్రవారం నాడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రయాణికులు మరియు వాహనదారులకు ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. 1) ఆటోల లో పరిమితి నుంచి ప్రయాణికులను ఎక్కించుకోరాదు.ప్రయాణికులు కూడా ఆటోలో పరిమితి నుంచి ప్రాయనించరాదు. 2) వాహనదారులు తప్పనిసరిగా డాక్యుమెంట్స్ దగ్గర ఉంచుకోవాలి. 3) వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, త్రిబుల్ రైడింగ్ చేయరాదు. 4) తాగి వాహనాన్ని నడపరాదు5) మైనర్లు అనగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. 6) డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నిడపరాదు. 7) వాహనాలు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. 8) వాహనాలు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలి. 9) ట్రిపుల్ రైడింగ్ చేయరాదు10) సెల్ఫోన్ డ్రైవింగ్ అండ్ రైడింగ్ చేయరాదు11) శబ్ద కాలుష్యాన్ని చేసే సైలెన్సర్లు వాడరాదు12) బైక్ రైసింగ్ చేయరాదు.మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మా యొక్క సిబ్బంది హెచ్ సి రవీందర్, బాలేశ్వర్ రెడ్డి, బాలరాజు పాల్గొనడం జరిగింది.

# యువకుడు అదృశ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఈ ఫోటోలో గల వ్యక్తి కనబడుటలేదు..**



రాజేంద్రనగర్, మే 04 (నగర నిజం):బండ్లగూడ జాగీర్ లో యువకుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. కాళీ మందిర్ ప్రాంతానికి చెందిన తడకపల్లి మహాలక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు: ఆమె తన కుటుంబంతో కలిసి నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కొడుకు పవన్ కుమార్ (35) ఫోటోగ్రాఫర్ గా పని చేస్తుంటాడు. ఆర్డర్ ఆధారంగా వివిధ కార్యక్రమాలకు వెళ్లి వస్తూ ఉంటాడని తెలిపారు. ఏప్రిల్ 8న రోజువారీలా మహాలక్ష్మి తన పనికి వెళ్లగా, అప్పటి వరకూ పవన్ కుమార్ ఇంట్లోనే ఉన్నాడని చెప్పారు. అదే రోజు కుమార్తె మమత ఆసుపత్రికి వెళ్లింది. సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో మమత తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉందని, ఆ తర్వాత రాత్రి వరకు కూడా పవన్ కుమార్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఏప్రిల్ 19న రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని మహాలక్ష్మి తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సమాచారం. పవన్ కుమార్ ఆచూకీ గల సమాచారం ఉన్నవారు రాజేంద్రనగర్ పోలీసులకు తెలియ జేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ఫోటోలో గల వ్యక్తి కనిపించడం లేదు ఎవరికైనా కనిపించినచో ఈ ఫోన్ నెంబర్ కి కాల్ చేయగలరు 9505830735..

# శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా: నగర నిజం మే 5పెద్దమందడి మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం రోజున వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారుశివాలయంలో నూతనంగా ప్రతిష్టించిన నవగ్రహాలు, నాగదేవతల ప్రతిష్టా సందర్భంగా ఆయన ఆలయాన్ని దర్శించారుఈ సందర్భంగా నవగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను గ్రామ నాయకులతో ఆయన అడిగి తెలుసుకున్నారుఅనంతరం గ్రామంలో మాజీ ఎంపీటీసీ చెన్నమ్మ పుల్లయ్య నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆయన సందర్శించారు కార్యక్రమంలో భాస్కరశర్మ, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, నాయకులు టైలర్ రవి, రాఘవేందర్, కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

N N
NEWS
నగరనిజం

NN NEWS
నగర నిజం